
KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :31 | మంగళవారం ,31 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## నేటిమాట



"మన పుట్టుక సాధారణమైనదే కావచ్చు... మరణం మాత్రం.... చరిత్ర సృష్టించేదిగా ఉండాలి...'

-అబ్దుల్ కలాం

# పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతం..!



న్యూ ఢిల్లీ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో).. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరి కోట నుంచి ఉపగ్రహ వాహక నౌక పీఎస్ఎల్వీ-సీ60 సోమవారం రాత్రి నింగిలోకి దూసుకెళ్లింది. రెండు చిన్న ఉపగ్రహాలను మోసుకుంటూ వెళ్లిన పీఎస్ఎల్వీ-సీ 60 ప్రయోగం భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు కీలకం కానున్నది.

2 లో

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్

- మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- 32 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు
- ఐటీ సెక్టార్ కు కేరాఫ్ గా తెలంగాణ
- ఐటీ, టెక్ నిపుణులకు కొత్త ఉద్యోగ అవకాశాలు
- స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామి కావాలని రేవంత్ అభ్యర్థన



హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. స్కిల్ యూనివర్సిటీ, ఏఐ క్లౌడ్ కంప్యూటింగ్ పై చర్చించారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు.

2 లో



4లో

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సుకు ముహుర్తం ఫిక్స్..!

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు
# ఘన నివాళులు


- పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ : సీఎం రేవంత్ రెడ్డి
- సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా: కేటీఆర్
- దేశ ఆర్థిక వ్యవస్థకు దశ.. దిశ చూపిన మన్మోహన్ సింగ్: హరీశ్ రావు
- ఆహార భద్రత చట్టం ఘనత మన్మోహన్‌కే - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలంగాణ అసెంబ్లీ ఇవాళ ప్రత్యేకంగా సమావేశం అయింది.. ఈనెల 26న కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సభ నివాళులు అర్పించింది.. సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభం అయింది.. ఈ సందర్భంగా సభ్యులు మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ సేవలను గుర్తుచేసుకున్నారు. దీంతో పాటు తెలంగాణ ఏర్పాటులో మాజీ ప్రధాని పోషించిన కీలక పాత్రను అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ గుర్తుచేసుకునే అవకాశం ఉంది.

2 లో

### కాంగ్రెస్ పాలన తొలి ఏడాదిలోనే
# తగ్గిన రాష్ట్ర ఆదాయం



హైదరాబాద్,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రెవెన్యూ రాబడులు రూ.1 లక్ష కోట్ల మార్కు చేరాయి. నవంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర ఖజానాకు చేరిన పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం సహా గ్రాంట్ల మొత్తం రూ.1.03 లక్షల కోట్లు అయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 8 నెలలు గడిచినప్పటికీ రాష్ట్ర బడ్జెట్ అంచనాల్లో సగానికి కూడా చేరుకోలేదు. నవంబర్ నెల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.1.38 లక్షల కోట్లకుపైగా ఉంది. అందుకు తగ్గట్లుగా ఆదాయం లేకపోవడంతో రెవెన్యూ లోటు భారీగానే నమోదవుతోంది.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఖజానాకు కష్టకాలం మొదలైంది. అన్ని రంగాల్లో స్తబ్ధత నెలకొనడంతో అభివృద్ధికి బ్రేకులు పడుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో ఆర్థిక రంగ వృద్ధి 'కరోనా' కాలాన్ని తలపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కాగ్‌కు సమర్పించిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. రెవెన్యూ రిసిప్ట్‌లను పరిశీలిస్తే.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు రాష్ట్ర ఖజానాకు వివిధ మార్గాల ద్వారా రూ.1,03,300.04 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే రూ. 7,841.23 కోట్ల తగ్గుదల నమోదైంది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇలా ఆదాయం తగ్గడం ఇది రెండోసారి మాత్రమే. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా కారణంగా 7% ఆదాయం తగ్గగా.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మరోసారి 7% తగ్గుదల నమోదైంది.

## మూసీ ప్రాజెక్టు ఎలా సాధ్యమవుతుందన్న బీఆర్ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్షన్నర కోట్ల అప్పులు చేసింది. అవి చాలవన్నట్లు ఏకంగా 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టి 10 వేల కోట్ల అప్పు చేసిందని బీఆర్ఎస్ విమర్శించింది. కొత్త ప్రాజెక్టుకులు చేపట్టకున్నా, రాష్ట్ర అప్పులు మాత్రం భారీగా పెరుగుతున్నాయని కేటీఆర్, హరీష్ రావు పలుమార్లు ఆరోపించారు. ఇంకా తెలంగాణ ప్రభుత్వం మూసీ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టును నెత్తిన వేసుకుంది. ఆదాయం లేని సమయంలో లక్షన్నర కోట్ల ప్రాజెక్టులో అంతరార్థం ఏంటని గులాబీ శ్రేణులు సూటిగా ప్రశ్నిస్తున్నాయి.

## ఏటేటా పెరిగిన ఆదాయం

రాష్ట్ర ఖజానాకు వివిధ మార్గాల ద్వారా ఆదాయం సమకూరుతున్నది. జీఎస్టీ, సేల్స్‌ట్యాక్స్, ఎక్సైజ్ డ్యూటీ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ల్యాండ్ రెవెన్యూ, కేంద్ర పన్నుల్లో వాటా వంటివి పన్ను ఆదాయం కాగా, పన్నేతర ఆదాయం, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో ఖజానాకు నిధులు చేరుతాయి. వీటన్నింటినీ రెవెన్యూ రిసిప్ట్‌లుగా పిలుస్తుంటారు. వీటిని రాష్ట్రానికి వచ్చ ఆదాయంగా పరిగణిస్తారు. రుణాలు సేకరించడం ద్వారా సమకూరే నిధులను క్యాపిటల్ రిసిప్ట్‌గా పేర్కొంటారు.

2 లో



7లో

## ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ నామినేషన్‌లలో బుమ్రా



## ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆర్థిక సాయం చెయ్యండి

5లో

# న్యూఇయర్ వేడుకలు

: మూడు కమిషనరేట్ల పరిధిలో కఠినమైన నిబంధనలు



3లో

హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అవినీతిలో

## పోలీస్ శాఖ ఫస్ట్, రెవెన్యూ శాఖ సెకండ్



2 లో



4లో


## గోటితో పోయే విషయం గొడ్డలిదాకా తెచ్చుకున్నారు

### రేవంత్ రెడ్డిది
# త్రీడీ వ్యూహం

\- కేటీఆర్

విధ్వంసం(డిస్ట్రక్షన్), దారిమళ్లింపు(డైవర్షన్), దృష్టిమళ్లించడం(డిస్ట్రాక్షన్)

- కేసీఆర్ కాస్త రెస్ట్ తీసుకుంటున్నారు
- సినిమా వాళ్లతో సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు మాట్లాడట్లేదు
- అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి పాకులాట
- 420 గ్యారంటీలు అమలు చేసే వరకు వదిలిపెట్టము
- కాంగ్రెస్ కు రక్షణ కవచంలా బీజేపీ ఎంపీలు
- సంక్రాంతికి ఇంకో మోసం
- కాంగ్రెస్ ధోకా నామ సంవత్సరం



3లో


హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలంగాణలో గత ఏడాది కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్రీడీ వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిం చారు.త్రీడీ వ్యూహం అంటే..విధ్వంసం(డిస్ట్రక్షన్),దారి మళ్లింపు(డైవర్షన్),దృష్టిమళ్లించ డం (డిస్ట్రాక్షన్)అని ఆయన పేర్కొన్నారు

# ఈ బువ్వ తినుడు వశమైతలేదే.. తీస్కపో



హైదరాబాద్,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): 'ఈ బువ్వ తినుడు వశమైతలేదే.. ఓ రోజు మాడిన అన్నం పెట్టిన్రు.. ఇంకో రోజు అన్నంలో పురుగులు వచ్చాయి. భయమైతాంది. నన్ను ఇంటికి తీసుకుపో'.. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఇటీవల తమ తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మాటలివి. కొద్ది రోజులుగా సరైన భోజనం లేక వారంతా అర్ధాకలితో అల్లాడిపోతున్నారు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి శనివారం తమ పిల్లలను తీసుకెళ్లిపోయారు.పాఠశాలలో 360 మంది విద్యార్థినులు ఉండగా వారిలో 210 మంది తల్లిదండ్రులతో కలిసి స్వగ్రామాలకు వెళ్లిపోయారు. మిగిలిన వాళ్లు కూడా నేడో రేపో వెళ్లిపోయే అవకాశం ఉంది.

2 లో



## ఆ పబ్‌లో 8 మందికి డ్రగ్ పాజిటివ్

2లో



8లో

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నాగచైతన్య దంపతులు

# కాంగ్రెస్ పాలన తొలి ఏడాదిలోనే తగ్గిన రాష్ట్ర ఆదాయం

మొదటి పేజీ తరువాయి

ఆదాయం పెరగడాన్ని (రెవెన్యూ రిసిప్ట్) రాష్ట్ర అభివృద్ధికి సూచికగా భావిస్తుంటారు. 2015 నుంచి 2023 వరకు పరిశీలిస్తే.. కేసీఆర్ పాలనలో ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య ఆదాయం ఏటా పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, అమల చేసిన సంక్షేమ పథకాలు వంటివి ఆదాయాన్ని పెంచడానికి దోహదం చేశాయి. వ్యవసాయం, అనుబంధ రంగాలు, ఐటీ, రియల్ఎస్టేట్, పరిశ్రమలు, నిర్మాణ రంగం.. ఇలా అన్ని రంగాల్లోనూ వృద్ధి సాధించడంతో ఆదాయం ఏటేటా గణనీయంగా పెరిగింది. తొమ్మిదేండ్లలో సగటున 12.54% ఆదాయ వృద్ధిరేటు నమోదైంది. 2015లో నవంబర్ నాటికి ఆదాయం రూ.41,049.26 కోట్లు ఉండగా, 2023 నాటికి రూ.1,11,141.37 కోట్లకు చేరింది. అంటే.. రెండున్నర రెట్లు పెరిగింది.

## అసంబద్ధ విధానాల ఫలితం

2023తో పోల్చితే ఈసారి 7% పడిపోయింది. ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధ విధానాలే కారణమని నిపుణులు చెప్తున్నారు. సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడం, రైతుబంధు ఎగ్గొట్టడంతో వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని, విచ్చలవిడి వసూళ్లు, హైడ్రాతో రియల్ఎస్టేట్ రంగం కుప్పకూలిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛ్ బయోగ్రీన్ వంటి ఘటనలతో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయి పరిశ్రమల రాక ఆగిపోయిందని అంటున్నారు. కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్న పరిస్థితి ఉన్నదని చెప్తున్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిందని భావిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో మొదటి సంవత్సరమే ఇలా ఉంటే రానురాను రాష్ట్ర పరిస్థితి ఎలా మారుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఈ బువ్వ తినుడు వశమైతలేదే.. తీస్కపో

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): నిజానికి, సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తుండడంతో కొద్ది రోజులుగా పాఠశాలలో తరగతులు జరగడం లేదు. కానీ, విద్యార్థులు తమలో తామే కలిసి చదువుకుంటున్నారు. ఈ లోగా బోధనేతర సిబ్బంది కూడా సమ్మె బాట పట్టారు.

అయితే, ఆహారం విషయంలో విద్యార్థులు ఇబ్బంది పడకూడదని అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. కానీ, కొత్తగా వచ్చిన వంట సిబ్బంది చేస్తున్న వంటను తినలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మూడు రోజులుగా అర్ధాకలితో గడుపుతున్నారు. కొత్త సిబ్బంది ఉదయం అల్పాహారాన్ని పదిన్నర గంటలకు ఇస్తున్నారని, అది కూడా అరకొరగా వడ్డిస్తున్నారని విద్యార్థినులు చెబుతున్నారు. ఇక, గురువారం మాడిపోయిన అన్నం వడ్డించారని, శుక్రవారం వడ్డించిన అన్నంలో తోక పురుగులు వచ్చాయని, శనివారం బొద్దింక వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క తరగతులు జరగక, మరోపక్క సరైన ఆహారం లేకపోవడంతో విద్యార్థినులు తల్లిదండ్రులకు ఫోన్లు చేశారు. దీంతో శనివారం పాఠశాలకు వచ్చి తమ పిల్లలను తీసుకెళ్లారు. అక్కడే ఉన్న తహసీల్దార్ స్వాతి వారికి నచ్చజెప్పినా ఫలితం లేకపోయింది. పిల్లల ప్రాణాల కన్నా చదువు ముఖ్యం కాదంటూ పలువురు తల్లిదండ్రులు వాపోయారు.

# అవినీతిలో పోలీస్ శాఖ ఫస్ట్, రెవెన్యూ శాఖ సెకండ్

హైదరాబాద్,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) 2024లో రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంది. 170 మంది ప్రభుత్వ అధికారులు దుష్ప్రవర్తన, లంచం తీసుకుంటూ.. ఏసీబీకి దొరికి పోయారు. ఈ ఏడాది తెలంగాణలో అవినీతిపై ఏసీబీ ఛేదించిన కేసుల వివరాలు, సమాచారాన్ని తాజాగా పంచుకుంది. అవినీతిలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు %డ% రిజిస్ట్రేషన్ శాఖలు అగ్రస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది.

ఈ ఏడాది లంచం తీసుకుంటూ, దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారులు శాఖల వారీగా..

పోలీసు శాఖ: కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు 31 మంది లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.

రెవెన్యూ శాఖ : 19 అధికారులు..

రిజిస్ట్రేషన్ శాఖ : 13 అధికారులు..

పంచాయత్ రాజ్ శాఖ: 24 మంది అధికారులు..

ఈ ఏడాది ప్రధాన కేసులు: కుషాయిగూడకు చెందిన పోలీసు ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఓ కేసును క్లోజ్ చేసేందుకు రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ.. పట్టుబడ్డారు. అలాగే.. హైదరాబాద్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. రూ. 3 లక్షలు అడ్వాన్స్ తీసుకుంటూ.. ఏసీబీ అధికారులు చేతికి చిక్కాడు. అప్పటికే రూ. 5 లక్షలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సంగారెడ్డి ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో రూ.1.5 కోట్లు డిమాండ్ చేశాడు. ముందుగా రూ. 5 లక్షలు పుచ్చుకుంటుండగా.. అడ్డంగా దొరికి పోయాడు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు..

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణపై ఏసీబీ చర్యలు తీసుకుంది. అతని వద్ద 214 ఎకరాల భూమి, 29 ప్లాట్లు, బ్రాండెడ్ వాచ్‌లు, ఐఫోన్‌లు వంటి విలాసవంతమైన వస్తువులతో సహా రూ. 250 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించింది. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద రూ.100 కోట్ల విలువైన ఆస్తులను కనుగొన్నారు. హైదరాబాద్ సీపీఎస్ ఏసీపీ వద్ద రూ. 3.95 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించి చర్యలు తీసుకుంది. శామీర్‌పేట తహశీల్దార్ రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేసి.. రూ.10 లక్షలు నగదు తీసుకుంటూ పట్టుబడ్డాడు.

## నేరారోపణలు:


ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఏసీబీ నిందితులుగా తేల్చిన 170 మంది ప్రభుత్వ అధికారుల్లో 12 మంది దోషులుగా కోర్టు నిర్ధారించింది. వారికి 1-4 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధించింది.

# పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతం..!

మొదటి పేజీ తరువాయి

న్యూ ఢిల్లీ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): స్పేస్ డాకింగ్ లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ 60 ప్రయోగం జరిగింది. 2035 నాటికి చంద్రుడిపై సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవడమే లక్ష్యంగా ఇస్రో కదులుతోంది. ఇందులో భాగంగా పీఎస్ఎల్వీ-సీ60 తాను మోసుకెళ్లిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి పంపింది. స్పేస్ డాకింగ్ చేయగల సామర్థ్యం గల రెండు ఉపగ్రహాల ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ప్రకటించింది.

భూ ఉపరితలం నుంచి 470 కి.మీ ఎత్తున వృత్తాకార కక్ష్యలో రెండు వ్యోమ నౌకలు స్వతంత్రంగా ఒకేసారి డాకింగ్ అయ్యేలా ఇస్రో శాస్త్రవేత్తలు ప్లాన్ చేశారు. సొంత అంతరిక్ష కేంద్రం నిర్మాణానికి వ్యోమ నౌకల డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ అవసరం అని ఇస్రో వెల్లడించింది. ఈ ప్రయోగం విజయవంతమైతే స్పేస్ డాకింగ్ టెక్నాలజీ కల నాలుగో దేశంగా భారత్ నిలుస్తుంది. ఇప్పటికే అమెరికా, రష్యా, చైనాలకు ఈ టెక్నాలజీ అందుబాటులో ఉంది.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

మొదటి పేజీ తరువాయి

## పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రత్యేక అసెంబ్లీ సమావేశం మ్మొదలైంది. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానాన్ని శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. సభ్యులంతా మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి మన్మోహన్ సింగ్ విశేష సేవలు అందించారని రేవంత్ కొనియాడారు. ఎల్పీజీ, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌తో సరళీకృత విధానాలను తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీపడేలా దేశాన్ని తీర్చిదిద్దారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలోనూ ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ వేసిన పునాదుల వల్లే నేడు ప్రపంచంతో భారత్ పోటీ పడుతోందని ఆయన చెప్పుకొచ్చారు. పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

తెలంగాణ రాష్ట్రానికి పురుడుపోసిన వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును మన్మోహన్ పాస్ చేయించారని, ఇందుకు తెలంగాణ ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణకు రాష్ట్ర హోదా కల్పించిన మానవతావాది, రాష్ట్రానికి ఆత్మబంధువు మన్మోహన్ సింగ్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. భారతరత్న ఇచ్చి మన్మోహన్‌ను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో మన్మోహన్‌ను విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. మాజీ ప్రధాని విగ్రహం తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా: కేటీఆర్

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరపున పూర్తిగా మద్దతిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం.

మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత లాటరీ ఎంట్రీ ద్వారా రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్.

## పీవీకి ఢిల్లీలో స్మారకం నిర్మించాలి..

మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు దశ.. దిశ చూపిన మన్మోహన్ సింగ్: హరీశ్ రావు

దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు.

మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు.

## ఆహార భద్రత చట్టం ఘనత మన్మోహన్‌కే - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఉపాధి హామీ పథకం దేశంలో ఎంతో మార్పు తీసుకువచ్చిందన్న భట్టి.. కరోనా సమయంలో ఉపాధి హామీ గ్రామీణులను ఆదుకుందని అన్నారు. భూమి లేని వారికి అటవీ హక్కుల చట్టం భరోసానిచ్చిందన్నారు భట్టి విక్రమార్క

# హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్

మొదటి పేజీ తరువాయి

బంజారాహిల్స్ లోని సత్యనాదెళ్ల ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. ఆయన వెంట మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ ఏర్పాటుకు చొరవ చూపాలని విన్నపం..

తెలంగాణలో ఐటీ పరిశ్రమకు ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించింది. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా చొరవ చూపాలని సత్య నాదెళ్లను సీఎం రేవంత్ కోరనున్నారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ డేటా సెంటర్ తో పాటు ప్రతిష్టాత్మక కంపెనీలు వచ్చాయి. మైక్రోసాఫ్ట్ సైతం తన వంతుగా హైదరాబాద్ లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సత్యనాదెళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరబోతున్నారని తెలుస్తోంది.

## 32 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి

తెలంగాణకు సంబంధించి 6 డేటా కేంద్రాలను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయబోతోంది. 32వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో డేటా సెంటర్లకు అవసరమైన స్థలాలను కూడా కేటాయించడం జరిగింది. ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీగా పేరొందిన మైక్రోసాఫ్ట్ కూడా.. హైదరాబాద్ లో తమ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే తెలంగాణ ఐటీ ఇండస్ట్రీకి కేరాఫ్ గా మారింది. ఐటీ రంగంలో కీలక భూమిక పోషిస్తోంది. సత్యనాదెళ్లతో సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి భేటీ కావడం జరిగింది. ఈ భేటీలో కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. భేటీ అనంతరం సత్య నాదెళ్లతో సీఎం రేవంత్ ఏయే అంశాలపై చర్చించారు అనే అంశంపై మంత్రి శ్రీధర్ బాబు వివరాలు వెల్లడించబోతున్నారు. దేశంలో ఐటీ రంగానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు తర్వాత హైదరాబాద్ అనువైన ప్రాంతంగా ఉంది. మౌలిక వసతుల కల్పన విషయంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## ఐటీ సెక్టార్ కు కేరాఫ్ గా తెలంగాణ

ఐటీ కంపెనీలు పెట్టుకోవడానికి ఇక్కడ అనువైన, సురక్షితమైన ప్రాంతాలు ఉన్నాయని, రాయితీలు కూడా కల్పిస్తామని.. కాబట్టి ఇక్కడ మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ కూడా ఏర్పాటు చేయాలంటూ సత్య నాదెళ్ల దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంతో పాటు ఫార్మా రంగంలోనూ తెలంగాణ ముందు వరుసలో ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మైక్రోసాఫ్ట్ తన డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం వల్ల దానికి అనుబంధంగా ఉన్న కంపెనీలు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టి విస్తరించే అవకాశం ఉంటుంది.

తెలంగాణలో మైక్రోసాఫ్ట్ కంపెనీ ఇప్పటికే రంగారెడ్డి జిల్లా నందిగామలో దాదాపు 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో మేకగూడలో 22 ఎకరాలు, షాద్‌నగర్‌లో 41 ఎకరాలు, చందన్‌వల్లిలో 52 ఎకరాలు టెక్ దిగ్గజం కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే కంపెనీ డేటాసెంటర్ల నిర్మాణ పనులు కూడా మూడొంతులు పూర్తయ్యాయని సమాచారం. డేటా సెంటర్ల వ్యాపారంలో ఇప్పటి వరకు అనేక ఉత్తరాధి రాష్ట్రాల్లో టెక్ కంపెనీలు తమ పెట్టుబడులను భారీగా పెట్టుబడి పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం కంపెనీ తెలంగాణలో చేపడుతున్న పెట్టుబడులు తెలుగు రాష్ట్రాల్లోని ఐటీ, టెక్ నిపుణులకు కొత్త ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నారు.

తెలంగాణ ముఖ్యంగా హైదరాబాదులో పెట్టుబడులపై మైక్రోసాఫ్ట్ సానుకూలంగా ఉన్నందున మరిన్ని కొత్త ఇన్వెస్ట్మెంట్స్ గురించి ముఖ్యమంత్రితో కీలక చర్చలు జరిగాయి. ప్రస్తుతం తెలంగాణ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుతో పాటు స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ కీలక భాగస్వామిగా మారాలని సీఎం కోరారు. దీనికి ముందు మైక్రోసాఫ్ట్ సెంటర్లో 4 వేల కొత్త ఉద్యోగాల కల్పనకు ఒక ఒప్పందం కూడా జరిగిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్న సత్యనాదెళ్ల ఇండియా వచ్చిన ప్రతిసారి ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి రావటం మనం ఎప్పుడూ గమనిస్తూనే ఉన్నాం.

# ఆ పబ్‌లో 8 మందికి డ్రగ్ పాజిటివ్



హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):గచ్చిబౌలిలోని ఓ పబ్‌లో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 8 మందికి డ్రగ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధి కొండాపూర్‌లో ఆదివారం రాత్రి క్వాక్ పబ్‌లో టీన్యాబ్, ఎస్‌వోటీ, గచ్చిబౌలి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది నుంచి పోలీసులు డ్రగ్స్ నిర్ధారణ నమూనాలు సేకరించారు. మూత్ర శాంపిల్స్‌లో నలుగురికి, సేలైవా శాంపిల్స్‌లో మరో నలుగురికి మొత్తం 8 మందికి ఈ తనిఖీల్లో పాజిటివ్ నిర్ధారణ అయిందని పోలీసులు తెలిపారు. కొండాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాక్ పబ్‌లో ఆదివారం రాత్రి బెన్ భూమర్ భ్లూమ్ లైవ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు వచ్చిన వారికి డ్రగ్ తనిఖీలు చేపట్టగా.. పాజిటివ్ నిర్ధారణ అయిందని, పబ్‌లో ఎలాంటి డ్రగ్స్ లభించలేదని పోలీసులు తెలిపారు. పాజిటివ్ వచ్చిన 8 మందిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ 27 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేసి దర్యాప్తు చేపడుతున్నారు. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని టీన్యాబ్, ఎస్వోటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తున్న దాడుల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com



# తెలంగాణ

# న్యూఇయర్ వేడుకలు మూడు కమిషనరేట్ల పరిధిలో కఠినమైన నిబంధనలు

హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

**రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ చేయొద్దంటూ మందుబాబులకు వార్నింగ్ ఇచ్చారు పోలీసులు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. మరోవైపు డ్రగ్స్ వినియోగించకుండా ఫోకస్ పెట్టిన పోలీసులు.. పలు పబ్ లు, బార్లలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్, ఎక్సైజ్, మాదాపూర్ పోలీసులు పలు బార్లలో తనిఖీలు నిర్వహించారు.**

న్యూఇయర్ వేడుకలకు సంబంధించి మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు కఠినమైన నిబంధనలు అమలు చేశారు. పబ్ లు, బార్లలో ఈవెంట్లకు సంబంధించి అనుమతి ఉన్న వారిని మాత్రమే న్యూఇయర్ వేడుకలు నిర్వహించాలని పోలీసులు తేల్చి చెప్పారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 34 పబ్ లు ఉన్నాయి. అందులో 4పబ్ లకు ఈసారి నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు అనుమతి నిరాకరించారు పోలీసులు. గత ఏడాదిలో చోటు చేసుకున్న పరిణామాలు, కస్టమర్ల పట్ల వ్యవహరించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి నాలుగు పబ్ లకు అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఇక, 31వ తేదీ సందర్భంగా వైన్ షాపులను రాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంచుకోవచ్చు. ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాత్రి 12 గంటల తర్వాత కూడా బార్ లు నడుపుకునే అవకాశం ఇస్తోంది ప్రభుత్వం.

## న్యూసెన్స్ క్రియేట్ చేస్తే నిర్వాహకులదే బాధ్యత..

అయితే, 1 గంటకు క్లోజ్ చేయాల్సి ఉంటుంది. న్యూసెన్స్ లేకుండా పరిమితికి లోబడి కస్టమర్లను పిలిపించుకోవాలని పోలీసు శాఖ సూచించింది. న్యూసెన్స్ క్రియేట్ చేస్తే నిర్వాహకులదే ఆ బాధ్యత అని పోలీసులు తేల్చి చెప్పారు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో ఈవెంట్స్ జరగబోతున్నాయని పోలీసులు తెలిపారు.

## సైబరాబాద్ కమిషనరేట్

న్యూ ఇయర్ వేడుకలకు హైదరాబాద్ మహా నగరం సిద్ధమవుతోంది. బార్లు, రెస్టారెంట్లు, హెూటళ్లు కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఈవెంట్లు నిర్వహిస్తున్నాయి. కొత్త ఏడాది వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబర్ 31న తేదీ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్ లోని ఫ్లైఓవర్లు మూసివేయనున్నట్లు ప్రకటించారు. ఓఆర్ఆర్ పై భారీ వాహనాలు, ఎయిర్ పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామని ప్రకటించారు.

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారన్నారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.

న్యూ ఇయర్ సందర్భంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఎన్టీఆర్ మార్గ్, పీవీ ఎక్స్ ప్రెస్ వే, ట్యాంక్ బండ్ మీదుగా వాహనాలకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. ఫ్లై ఓవర్ల మూసివేతతో పలు మార్గాలలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉందని, వాహనదారులు గమనించాల్సి ఉంటుంది.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత న్యూ ఇయర్ పేరుతో కేసుల్లో చిక్కుకోవద్దని పోలీసులు స్పష్టం చేశారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## డిసెంబర్ 31న ఉచిత ప్రయాణం

న్యూ ఇయర్ సందర్భంగా రేపు రాత్రి హైదరాబాద్ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ముందుకొచ్చింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 500 కార్లు, 250 బైక్ ట్యాక్సీలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోర్ వీలర్స్ సంఘం వెల్లడించింది.

## మెట్రో రైళ్ల సమయాలు పొడిగింపు

న్యూ ఇయర్ వేళ హైదరాబాద్ మెట్రో సంస్థ కీలక ప్రకటన చేసింది. న్యూఇయర్ సందర్భంగా మెట్రో రైళ్ల సమయాలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ అర్ధరాత్రి 12: 30 గంటలకు వరకు మెట్రో సర్వీసులు నడపనున్నట్లు ప్రకటించింది. కొత్త ఏడాది సందర్భంగా డిసెంబర్ 31న వేడులకు జరుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హైదరాబాద్ మెట్రో ఈ నిర్ణయం తీసుకుందని నిర్వాహకులు తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని మెట్రో రైళ్లను నడపున్నట్లు తెలిపారు.

# ధనుక మైకోర్ సూపర్ తో అధిక దిగుబడులు



ధర్మసాగర్, 30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో ధనుక కంపెనీ వరంగల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు (బిగ్ ఫార్మర్ మీటింగ్) నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ రీజనల్ ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరం (భూమి) మట్టి పరీక్ష చేసుకోవాలన్నారు. ఈ రోజుల్లో రైతులు పంట పొలాల్లో పశువుల ఎరువు కోళ్ల ఎరువు వాడడంలేదు అందువల్ల భూమిలో సారం దెబ్బతిని పంటలు దిగుబడి పొందడం లేదన్నారు. పంటలు అనేక రకాల తెగుళ్ల బారిన పడుతున్నాయి వాటిని దృష్టిలో ఉంచుకొని ధనుక కంపెనీ నూతన ఉత్పాదన మైకో సూపర్ ను ఆవిష్కరించిందన్నారు. మై కోర్ సూపర్ అనేది 100% ఎండో మైకో రాజా ఉన్న ప్రీమియం ఇది అడ్వాన్స్ అర్బస్క్యులర్ మైకో రాజా (ఎఫ్ ఎమ్ ఎమ్) దీనిలో వేగంగా విస్తరించే అధిక పనితీరు శక్తిగల మైకోరైజల్ జాతులు ఉంటాయి. ఇది మొక్క వేర్లతో వేగంగా సంబంధాన్ని ఏర్పరచుకొని అవి పోషకాలను నీటిని మెరుగ్గా గ్రహించేలా చేస్తుంది అని తెలిపారు మైకోర్ సూపర్ వాడడం వలన సూపర్ రూట్ అభివృద్ధి విపరీతమైన రూట్ డెవలప్మెంట్ ద్వారా మొక్కలకు పోషకాహారం నీరు తీసుకోవడం పెంచుతుంది దీనివల్ల మొక్క ఒత్తిడికి గురి కాకుండా మొక్కలకు బయోటిక్ మరియు అభియోటిక్ ఒత్తిళ్లకు వ్యతిరేకంగా మైకో సూపర్ మెరుగైన పంట శక్తిని ఆరోగ్యాన్ని అందిస్తుంది దీనిని ఎకరాకు నాలుగు కిలోలు వాడాలని తెలిపారు. ఉద్యానవన పంటల్లో ఎకరానికి ఎనిమిది కిలోలు వాడాలని సూచించారు. దీనిని ఎరువుతో కలిపి చల్లుకోవాలని తెలిపారు నేలల్లో తగినంత తేమ ఉన్నప్పుడు పంట ప్రారంభ దశలో మైకోర్ సూపర్ ను ఉపయోగించాల్సిందిగా సిఫారసు చేశారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేల్స్ ఎగ్జిక్యూటివ్ జితేందర్ రెడ్డి పరకాల సేల్స్ ఆఫీసర్ రాకేష్ ఎస్ ఓ ఆర్ చాంద్ పాషా ధనుక డాక్టర్లు శ్రీకాంత్ అభినాష్ మంగీలాల్ ఘనపూర్ తాటికొండ ఏరియా డీలర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది త్రీడీ వ్యూహం - కేటీఆర్

### విధ్వంసం(డిస్ట్రక్షన్), దారిమళ్లింపు(డైవర్షన్), దృష్టిమళ్లించడం(డిస్‌ట్రాక్షన్)

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,30 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

ఈ ఐడియాలజీతోనే రేవంత్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి తెగించిందన్నారు. ఆ నెపంతోనే తమపై కేసులు పెట్టినట్లు కేటీఆర్ ఆరోపించారు. కానీ ఏ ఒక్క కేసులోనే పస లేదన్నారు. అన్ని ఉత్తుత్తి కేసులు పెట్టి, న్యాయాన్ని అపహాస్యం చేస్తున్నట్లు విమర్శించారు.

కోర్టులో అన్ని కేసులను ఎదుర్కొంటున్నామని, ఫార్ములా–ఇ కేసును కూడా కోర్టులో ఎదుర్కొంటున్నట్లు కేటీఆర్ చెప్పారు. తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు. మేం ఎటువంటి ముడుపులు ఇవ్వలేదన్నారు. ఎటువంటి తప్పు చేయలేదని, దీంట్లో ఎటువంటి అవినీతి లేదన్నారు. ఫార్ములా–ఈ రేసును నిర్వహించి.. హైదరాబాద్ నగరాన్ని విశ్వవిఖ్యాతం చేయాలని భావించినట్లు చెప్పారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ ఈ విషయాన్ని తెలిపారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీలో పాసైన తీర్మానం గురించి కేటీఆర్ స్పందించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఓ గొప్ప ఆర్థికవేత్త అని, అన్ని పార్టీలు ఆయన్ను గౌరవిస్తాయన్నారు. ఇవాళ అసెంబ్లీలో పాసైన తీర్మానానికి తమ పార్టీ మద్దతు ఇచ్చిందన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ స్థూపాన్ని ఇక్కడ పెట్టాలన్న ప్రభుత్వ ఉద్దేశాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణకు చెందిన మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు .. దేశ రాజధాని ఢిల్లీలో స్మారకం నిర్మించే విధంగా కేంద్రంపై వత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు కేటీఆర్ తెలిపారు.

## సినిమా వాళ్లతో సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు మాట్లాడట్లేదు

ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నించారని.. అందులో భాగంగానే ప్రచారం కోసమే సినిమా వాళ్ల గురించి మాట్లాడారని బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అల్లు అర్జున్ వ్యవహారంపై స్పందించారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి పాలకులాడారని విమర్శించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ వ్యవహారంపై స్పందించిన ఆయన, సినిమా వాళ్లతో సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు రేవంత్?రెడ్డి మాట్లాడట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక.. ప్రజల నుంచి విమర్శలు వస్తాయన్న భయంతోనే డైవర్ట్ చేసే క్రమంలోనే హీరో అల్లు అర్జున్‌ను టార్గెట్ చేశారని మండిపడ్డారు.

## కేసీఆర్ కాస్త రెస్ట్ తీసుకుంటున్నారు

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 24 ఏళ్ల పాటు కష్టపడ్డారని.. ప్రస్తుతం కాస్త రెస్ట్ తీసుకుంటున్నారని.. ఎప్పుడు బయటకు రావాలో ఆయనకు బాగా తెలుసంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

## 420 గ్యారంటీలు అమలు చేసే వరకు వదిలిపెట్టము

గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు, ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్? చేశారు. రైతులు, చేనేతల మరణాలపైనా సీఎం రేవంత్?రెడ్డి స్పందించాలని ఉద్ఘాటించారు. అందరికీ కనీసం రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్? చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేసులతో భయపెట్టాలని చూస్తోందని, వాటిని కచ్చితంగా ఎదుర్కొంటామని అన్నారు. తన కేసుల్లో ఈడీ దూకుడుగా ఉందన్న ప్రచారం జరుగుతోందని తెలిపారు. 420 గ్యారంటీలు అమలు చేసే వరకు వదిలిపెట్టమని స్పష్టం చేశారు. పీవీకి ఢిల్లీలో మెమోరియల్ ఏర్పాటు చేయాలని డిమాండ్? చేశారు. పీవీకి న్యాయం జరిగే వరకు కొట్లాడతామని ఉద్ఘాటించారు.

## రక్షణ కవచంలా బీజేపీ ఎంపీల వైఖరి

రైతుభరోసా పేరుతో ప్రభుత్వం మోసం చేయబోతోందని మాజీమంత్రి కేటీఆర్? ఆరోపించారు. ఈ ప్రభుత్వం తమకంటే ఎక్కువగా అప్పులు చేసిందని వ్యాఖ్యానించారు. ఓఆర్ఆర్ లీజు రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్? చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ చేస్తోందని విమర్శించారు. జమిలి ఎన్నికలతో పెద్దగా నష్టం లేదని, ఇబ్బంది ఉండదని తెలిపారు.

## సంక్రాంతికి ఇంకో మోసం

కాంగ్రెస్ క్యాడర్ కూడా ప్రశ్నిస్తోందని, ప్రజలు 6 గ్యారెంటీలు గురించి ప్రజలు అడుగుతున్నారని క్యాడరే మాట్లాడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్? పేర్కొన్నారు. రైతు భరోసా పేరుతో సంక్రాంతికి ఇంకో మోసం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేదని చెప్పారు. వాళ్ల మనిషిని కోర్టుకు పంపి బీసీ రిజర్వేషన్లు ఆపేందుకు ప్రభుత్వం యత్నించిందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వానికి రక్షణకవచంలా బీజేపీ ఎంపీల వైఖరంటూ ధ్వజమెత్తారు. అమృత్ టెండర్లపై బీజేపీ ఎంపీలు, కేంద్రం నోరు విప్పట్లేదని నిలదీశారు.

## బీఆర్ ఎస్ ను మరింత బలోపేతం చేస్తాం

2025 సంవత్సరంలో బీఆర్?ఎస్?ను మరింత బలోపేతం చేస్తామని, పార్టీ శిక్షణ కార్యకలాపాలను సభ్యత్వ నమోదు కార్యకలాపాలు చేపడతామని, అదే సమయంలో పార్టీ అధ్యక్ష ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్? తెలిపారు. గ్రామంలోని బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా అన్ని విభాగాల్లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల అంశంలో పార్టీ నిర్ణయం తీసుకొని చెప్తామన్నారు. ఆర్?ఆర్?ఆర్ రోడ్డు గతంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడే వచ్చిందని, అప్పటి ప్రభుత్వమే క్యాబినెట్?లో ఆమోదం కూడా తెలిపిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిందేమీ లేదన్నారు.

ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా కట్టకుండా సంవత్సరంలో లక్ష 39 వేల కోట్ల అప్పు ఎందుకు చేసిందని? ఒక్క కార్యక్రమం చేపట్టకుండా ఈ అప్పులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారా? అని కేటీఆర్? ప్రశ్నించారు. అప్పుల కోసమే అప్పులు చేస్తున్నామని ఈ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తన పైన ఇప్పటికే అనేక కేసులను రాష్ట్రవ్యాప్తంగా నమోదు చేసింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అనేకసార్లు వివిధ రకాల కేసులు పెట్టి జైలుకు పంపాలని ప్రయత్నం చేశారన్నారు. అనేక రకాల అంశాలు లేవనెత్తుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ మొత్తం వ్యవహారంలో తమకు డబ్బులు ఎట్లా వచ్చాయో చెప్పాలని డిమాండ్? చేశారు.

## కాంగ్రెస్ ధోకా నామ సంవత్సరంగా

అనుమానాలపైన కేసులు ఉండవని, కేవలం ఆధారాలపైన మాత్రమే కేసులు ఉంటాయని కేటీఆర్? పేర్కొన్నారు. అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. మంత్రివర్గంలో ఉన్న మంత్రులు కూడా రాష్ట్ర అప్పుల పైన ఒక్కొక్క అబద్ధాన్ని అసెంబ్లీలో మాట్లాడారని ఎద్దేవా చేశారు. ఒకవైపు రైతు భరోసాను ఎగ్గొట్టడం, బీసీలను మోసపుచ్చడం అనే రెండు ప్రయత్నాలతో నూతన సంవత్సరాన్ని కాంగ్రెస్ ప్రారంభించబోతుందని అన్నారు. కాంగ్రెస్ ఈ సంవత్సరాన్ని ధోకా నామ సంవత్సరంగా చెప్పుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన అడ్డగోలు హామీలు, గ్యారంటీలు ఆ పార్టీకి శాపాలై చుట్టుకున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం రైతు భరోసా ఎగకొట్టి రైతుల నోట్లో మట్టికొట్టిందని, 26 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా ఎగగొట్టడం వల్ల భాకీ పడిందని అన్నారు. రైతు భరోసా ఎవరికి ఇస్తారు అనే విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. రూ.72,000 కోట్లు సాఫీగా రైతుల ఖాతాలోకి పోయిన కార్యక్రమాన్ని గందరగోళంగా మారుస్తున్నదని, అంతిమంగా ఈ వ్యవహారం అవినీతికి దారి తీస్తుందని పేర్కొన్నారు. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్?ను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు పోతుందని చెప్పారు.

# యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల ఉపాధ్యక్షులు రాజేందర్ ప్రధానకార్యదర్శి అనుదీప్





వేలేరు, 30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ జిల్లా వేలేరు మండల ఉపాధ్యక్షుడు రాజేందర్ ప్రధాన కార్యదర్శి అనుదీప్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివచరణ్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో జనగామ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.కార్యక్రమంలో వేలేరు మండల ఉపాధ్యక్షుడు అత్తెన రాజేందర్ మండల ప్రధానకార్యదర్శి పిండి అనుదీప్, నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధానకారదర్శిలు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప స్వాములకు 25వేల వంట గిన్నెలు ఇప్పించిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, 30 డిసెంబర్ (క్రాంతిన్యూస్): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు నిత్యాన్నదాన కార్యక్రమానికి గాను వంట చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని వంట సామాగ్రి ఇప్పించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పారుపాటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి 25వేల రూపాయల వంట గిన్నెలను తెప్పించి సోమవారం వారికి అందించారు. వెంటనే స్పందించి వారి కోరిక మేరకు సామాగ్రిని ఇప్పించడంతో అయ్యప్ప స్వాములు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖ,సంతోషాలతో ఉండాలని స్వాములు అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# నల్లగొండకు తరలి వెళ్లిన ఖమ్మం సిపిఐ శ్రేణులు

ఖమ్మం, 30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ప్రారంభ సభ సోమవారం నల్లగొండలో జరగగా ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ శ్రేణులు తరలి వెళ్లారు.బస్సులు, ప్రత్యేక వాహనాల్లో ర్యాలీగా నల్లగొండకు వెళ్లారు.సిపిఐ కార్యాలయం ఎదుట ర్యాలీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలోని అన్ని మండలాల నుంచి సిపిఐ కార్యకర్తలు నల్లగొండకు తరలి వెళ్తున్నారని రెండువేల మందిని తరలించే లక్ష్యంతో వాహనాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నల్లగొండ సభ తర్వాత ఖమ్మంజిల్లాలో మండలాలు, గ్రామ స్థాయిలో శత వసంత సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి పెంచండి

### సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని కోరిన ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం నేతలు..

**అమరావతి-:(క్రాంతి న్యూస్)**

**లిమూడు నెలలు పొడిగించే అవకాశం..**

**అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వం..**

**బస్ పాసులు పొడిగిస్తాం.. మంత్రి పార్థసారథి..**

రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి రేపటితో ముగుస్తుంది. అందరూ కొత్త కార్డులు ఇస్తారు అన్న నేపథ్యంలో డిసెంబర్ 30 వచ్చినా జివో రాకపోవడంతో కొంత మేర నిరాశకు గురవుతున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం (ఏపీఎస్ఎస్) ఆధ్వర్యంలో సమాచార శాఖామాత్యులు కొలుసు పార్థసారధిని కలవడం జరిగింది. అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి పెంచాలని మంత్రిని కోరారు. పండగలు రావడం , ప్రాంతీయ పత్రికలకు క్యాలెండరు, డైరీలు హాడావుడి ఉండటంతో మూడు నెలల కాలపరిమితి పెంచాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి పార్థసారథి బస్సు పాసులు పొడిగిస్తామని కార్డులు మాత్రం ఇవ్వలేమని అన్నారు. వీటితో పాటు క్యాలెండరు యాడ్లు కూడా విడుదల చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు మూడు నెలలు పొడిగించే అవకాశం కనిపిస్తోంది. మంత్రిని కలిసిన వారిలో గౌరవాధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రసాద్ బాబు, రాష్ట్ర నాయకులు ఎ. రామ్మోహాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కోటప్పకొండపైకి రోప్ వే ఏర్పాటు చేస్తాం : చదలవాడ



పల్నాడు జిల్లా-: నరసరావుపేట (క్రాంతి న్యూస్)ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండపైకి రోప్వే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పర్యటనలో త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటారని చెప్పారు. కోటప్పకొండ అభివృద్ధికి మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ చేసిన కృషిని కొనసాగిస్తామన్నారు. ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామన్నారు.

# బొకేలు తీసుకురావదు

### ౖ: ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య



నందిగామ పట్టణం-:(క్రాంతి న్యూస్) డిసెంబర్30: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలిసేందుకు వచ్చే వారు బొకేలు, గజమాలలు, దుశ్శా లువాలు తీసుకురావద్దని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కోరారు. వాటికి పెట్టే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు , పెన్నులు , పెన్సిల్ లు , ఎరైజర్ లు, షార్ప్నర్ లు, జామెంట్రీ బాక్సులు అందించాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు చాలు అని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ పోరుబాట సక్సెస్‌తో ఓర్వలేక మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని గారిపై కేసు!




పల్నాడు జిల్లా-: చిలకలూరిపేట (క్రాంతి న్యూస్)కరెంట్ ఛార్జీల పెంపుపై చిలకలూరిపేటలో ఈ నెల 27న మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట సూపర్ సక్సెస్.విద్యుత్ డిఈఈ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు.ఇందుకు ముందుగానే పోలీసుల వద్ద అనుమతి తీసుకున్నారు. కానీ.. ట్రాఫిక్‌కి అంతరాయం ఏర్పడిందంటూ...కూటమి ప్రభుత్వం కక్షపూరిత ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుమాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని గారితో పాటు 30 మంది వైయస్ఆర్‌సీపీ నేతలపై కేసు!

## ఏపీ కొత్త సీఎస్ విజయానంద్ - ఉత్తర్వులు జారీ

అమరావతి-: (క్రాంతి న్యూస్)




ఆంధ్ర ప్రదేశ్ కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియామితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం నుంచి ఆయ న సీఎస్ గా బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సీఎస్ విజయానంద్ పదవీ కాలం వచ్చే సంవత్సరం నవంబరు వరకు ఉంది.నీరభ్? కుమార్ పదవీ విరమణ :ఈ నెల 31 తేదీ మధ్యాహ్నం ప్రస్తుత సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయను న్నారు. ఈ ఏడాది జూన్ 7న సీఎస్?గా బాధ్యతలు తీసుకున్న ఆయన పదవీ కాలం ఈ నెల 31తోనే ముగిసింది.

## యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్:-



పల్నాడు జిల్లా-: నరసరావుపేట (క్రాంతి న్యూస్) పల్నాడు జిల్లాలో యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ కింద పల్నాడు జిల్లాలో 32 యూట్యూబ్ ఛానల్స్ జర్నలిస్టులు మరియు సీఈఓ లతో బాడీ ఫామ్ చేయటం జరిగినది కనుక స్టేట్ బాడీ వారు సహకరించినందుకు పల్నాడు జిల్లా బాడీ కృతజ్ఞతలు తెలియపరిచారు త్వరలో పదవులు మరియు సభ్యత్వములు కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని తెలియపరుస్తున్నాము.



# ఆంధ్ర

# గోటితో పోయే విషయం గొడ్డలిదాకా తెచ్చుకున్నారు

- అల్లు అర్జున్ అరెస్ట్ పై పవన్ కళ్యాణ్
- సంఘటన జరిగిన మరుసటి రోజు పరామర్శించాల్సింది
- అందరూ కలిసి అల్లూ అర్జున్ ని కార్నర్ చేశారు
- సినిమా యూనిట్ మొత్తం భాద్యత తీసుకోవాలి
- మనం తప్పు చెయ్యకపోయినా పరిస్థితుల ప్రభావంతో సారీ చెప్పాలి
- కొన్నిసార్లు నేను తిట్లు తిన్నాను
- నాగబాబుకు మంత్రి పదవి 3 నెలల సమయం పడుతుంది
- నెలలో 14 రోజులు జిల్లాల పర్యటన

పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై తొలిసారి స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. పవన్ మాట్లాడుతూ గోటితో పోయే విషయం గొడ్డలిదాకా తెచ్చుకున్నారు.తన సినిమాను ప్రజలు ఎలా ఎంజాయ్ చేస్తున్ననారో తెలుసుకోవాలని అందరికి ఉంటుంది. దానిలో తప్పులేదు. ఒక అభిమాని తొక్కిసలాటలో చనిపోవటం భాధాకరం, సంఘటన జరిగిన విషయం ఆయన సిబ్బంది వెంటనే చెప్పి ఉండాలి. సంఘటన జరిగిన మరుసటి రోజు హీరో కాకపోయినా సినిమా టీం, డైరెక్టర్, నిర్మాత ఎవరో ఒక్కరు వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించాల్సింది. కనీసం దేవాలయాల్లో బాబు కోల్కోవాలని పూజలు చెయ్యాల్సింది. అలా జరగలేదు. కొన్ని సార్లు మనం తప్పు చెయ్యకపోయినా పరిస్థితుల ప్రభావంతో సారీ చెప్పాలి. నేను నా అభిమానులు బ్యానర్లు కడుతూ చనిపోయిన సంఘటన లో నేనే స్వయంగా వెళ్ళి వాళ్ళను ఓదార్చాను. కొన్నిసార్లు తిట్లు తిన్నాను.

పాపం అందరూ కలిసి అల్లూ అర్జున్ ని కార్నర్ చేసేసారు. ఇక్కడ సినిమా యూనిట్ మొత్తం భాద్యత తీసుకోవాలి అలా జరగకుండా కేవలం హీరోని మాత్రమే టార్గెట్ చేసారు. సినిమా నిర్మాతలు ఇంకా బాగా స్పందించాల్సి ఉంది. వెళ్ళిపోయెప్పుడు అల్లు అర్జున్ అభివాదం చేయకపోతే అది వేరేలా అర్థం చేసుకుంటారు.. హీరోలు రాజకీయ నాయకులు వెళ్ళేప్పుడు, వచ్చేప్పుడు అభివాదం చేయడం సహజం.... అంటూ పవన్ కళ్యాణ్ రియాక్ట్ అయ్యాడు.

### నాగబాబు మంత్రి పదవిపై

జనసేన నేత నాగబాబుకు వరించే మంత్రి పదవి గురించి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కీలక కామెంట్స్ చేశారు. అయితే నాగబాబుకు మంత్రి పదవి వరించేందుకు ఇంకా 3 నెలలు పడుతుందని చెప్పకనే చెప్పారు పవన్. అంతేకాదు రాష్ట్రంలో నెక్స్ట్ తన ప్లాన్ ఏమిటో కూడా పవన్ కళ్యాణ్ తెగేసి చెప్పారు. తాజాగా పవన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ టాక్ గా మారాయి.

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సోమవారం చిట్‌చాట్ గా మీడియాతో మాట్లాడారు. పవన్ మాట్లాడుతూ.. తన సోదరుడి హెూదాలో నాగబాబుకు మంత్రిగా ఛాన్స్ లభించడం లేదన్నారు. పార్టీ స్థాపించిన సమయం నుండి పార్టీ కోసం నాగబాబు పని చేశారని, ఆ స్థాయిలో ఎవరున్నా పదవి ఇవ్వడం ఖాయమన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి, న్యాయం చేయాల్సిన భాద్యత పార్టీ అద్యక్షుడిగా తనపై ఉంటుందన్నారు. తన పార్టీకి చెందిన మంత్రి కందుల దుర్గేష్ ఏ కులమో కూడా తనకు తెలియదని పవన్ అన్నారు. నాదెండ్ల మనోహర్ స్థానంలో ఎవరైనా ఎస్సీ, బీసీ నేత ఉన్నా, నాతో కలిసి పనిచేసి ఉంటే వాళ్లకే అవకాశం ఇచ్చేవాడినంటూ తెగేసి చెప్పారు. ఇక నాగబాబు మంత్రి పదవి గురించి మాట్లాడిన పవన్.. మార్చి నెలలో నాగబాబు మొదటగా ఎమ్మెల్సీ అవుతారన్నారు. ఎమ్మెల్సీ అయ్యాక తప్పక కేబినెట్ లోకి తీసుకుంటామని పవన్ తెలిపారు.

ఏపీలో మాజీ సీఎం జగన్ వచ్చే నెల నుండి జిల్లాల పర్యటన సాగిస్తున్న విషయం తెల్సిందే. అయితే పవన్ కూడా ఇక జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. అది కూడా ఏకంగా నెలలో 14 రోజులు జిల్లాలకు వెళుతున్న పవన్, ఈసారి పార్టీ క్యాడర్ ను కూడా స్వయంగా కలవనున్నారు. ఓ వైపు ప్రజల సమస్యలు తెలుసుకోవడం, మరోవైపు పార్టీని బలోపేతం చేయడం పవన్ ప్లాన్ గా చెప్పవచ్చు.

6 నెలల్లో అన్ని జిల్లాల పర్యటన పూర్తి చేసేందుకు పవన్ సిద్ధమవుతున్నారు. వైసీపీ క్యాడర్ లో ధైర్యాన్ని నింపేందుకు జగన్ ప్లాన్ చేయగా, పవన్ కూడా జిల్లాల బాట పడుతుండగా జనవరి నెల నుండి ఏపీలో రాజకీయ కోలాహలం ఉండనుంది. మొత్తం మీద పవన్ కళ్యాణ్ జిల్లాల పర్యటనకు వస్తున్నట్లు ప్రకటించడంపై, పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బొకేల బదులు బుక్కులు ఇవ్వండి.

## కూటమి నేతలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారి విజ్ఞప్తి.



మైలవరం, 30.12.2024.

NTR జిల్లా-: మైలవరం (క్రాంతి న్యూస్)లిబితనను కలిసేందుకు వస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలకు బదులు నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ ఇస్తే చాలా సంతోషిస్తానని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్ప గుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలను తీసుకురావద్దన్నారు. తనపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలవడమే తనకు మరిచిపోలేని జ్ఞాపకమన్నారు. ఇకపై తనను కలిసేందుకు వచ్చేవారు ఏమీ తీసుకురాకపోయినా ఫర్వాలేదని అన్నారు. ఏదో ఒకటి ఫార్మాలిటీగా తీసుకురావాలనుకుంటే మాత్రం విద్యార్థులకు పనికొచ్చే నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ తీసుకొని రావాలని కోరారు. దయచేసి అందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు

## పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద యువకుల హల్ చల్...



పల్నాడు జిల్లా-: పిడుగురాళ్ల (క్రాంతి న్యూస్) పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఇరు వర్గాలు ఘర్షణ ఈ ఘర్షణ లో సూర్య అనే యువకుని కత్తితో నరికిన వాసు అనే యువకుడు సూర్య పరిస్థితి విషమం మరో ఇద్దరు యువకులకి గాయాలు వీరిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## పేద బడుగు బలహీన వర్గాల నుంచి ముందుకు వచ్చి రాజకీయ పార్టీ పెట్టిన ఒకే ఒక్క నాయకుడు రామచంద్రన్న...




అమరావతి: -పుంగనూరు (క్రాంతి న్యూస్)40 50 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో పేద బడుగు బలహీన వర్గాల నుంచి ముందుకు వచ్చి రాజకీయ పార్టీ పెట్టిన ఒకే ఒక్క నాయకుడు రామచంద్రన్న...కానీ ఆయన చేసే మంచి పనులను ఏ మీడియా చానల్స్ ప్రసారం చేయవు.మెగా జాబ్ మేళా నిర్వహించి తాను ఇచ్చిన ఉద్యోగాలు, నిరుపేదలు,అభాగ్యుల వైద్యం కోసం ఆయన చేస్తున్న సాయం,దేవాలయాలకు తను వంతు అందించే సాయాన్ని,ఇవే కాకుండా తాను చేసే ఏ మంచి పనిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లడం లేదు.భవిష్యత్తులో రామ చంద్రన్న ద్వారా ఈ రాష్ట్రానికి కచ్చితంగా మంచి జరుగుతుంది...

## రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు పేరుతో ఫేక్ లెటర్.



అమరావతి-:(క్రాంతి న్యూస్)

హెూమ్‌గార్డ్స్ సివిల్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌పై డీజీపీ పేరుతో నకిలీ ఉత్తర్వులు. హెూమ్‌గార్డ్ పోలీసులకు వచ్చే నెల 10 నుంచి ట్రైనింగ్.. 17 నుంచి జాయినింగ్ ఉంటుందటూ తప్పుడు ప్రచారం. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరిన డీజీపీ కార్యాలయం. విచారణ చేపట్టిన సైబర్‌క్రైమ్ పోలీసులు. అన్

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సుకు ముహూర్తం ఫిక్స్..!

ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ మాత్రం ఇప్పటివరకూ అమలు కాలేదు. దీనిపై ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. ఆ వివరాలను ఇవాళ మరోసారి సీఎం చంద్రబాబుతో అధికారులు చర్చించారు. ఇందులో ఎప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించాలన్న దానిపై ఓ క్లారిటీకి వచ్చినట్లు సమాచారం.ఏపీలో కూటమి సర్కార్ సూపర్-6లో భాగంగా మరో హామీని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ అంశంపై ఉన్నతాధికారులు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో ఇవాళ సీఎం చంద్రబాబు చర్చించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకంలో మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఇప్పటికే మహిళల ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు సాధ్యాసాధ్యాలపై పలు మార్లు చర్చలు నిర్వహించిన సీఎం చంద్రబాబు అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తున్న కర్నాటక, తెలంగాణ, ఢిల్లీలో అమలు విధానంపై పలు అనుమానాలు ఉండటంతో వాటిని నివృత్తి చేసుకుని రావాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే ఉగాది నుంచి అమలుకు మాత్రం సిద్ధం కావాలని చంద్రబాబు ఇవాళ అధికారులకు తేల్చిచెప్పేశారు. దీంతో అధికారులు ఆ లోపు ఇతర రాష్ట్రాల రిపోర్టు తీసుకుని చంద్రబాబుకు అందించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల సంఖ్య తక్కువగానే ఉంది. గతంలో వైసీపీ అమలు చేసిన పలు పథకాలకు కూటమి సర్కార్ ఇప్పటికే మంగళం పాడేసింది. ఈ నేపథ్యంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని భావిస్తోంది. అందుకే ఉగాది నుంచి ఈ పథకం అమలుకు సిద్ధం కావాలని అధికారులకు చంద్రబాబు ధీమాగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

# నాకూ తగ్గించాలనే ఉంది..

## పన్ను మినహాయింపుపై నిర్మలా సీతారామన్



ఆదాయపు పన్నులో ఉపశమనం కోసం దేశంలో మధ్య తరగతి నుండి ఎప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంది. ప్రతీ ఏడాది బడ్జెట్‌లో పన్ను మినహాయింపు కోసం వీరు ఎదురు చూస్తూనే ఉంటారు. గత ఏడాది కూడా ప్రజలు పన్ను శ్లాబులను మార్చాలని ఆర్థిక మంత్రిని కోరారు. అయితే ఈసారి అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 న ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో పన్ను నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. మధ్యతరగతి ప్రజలకు పెద్ద పన్ను మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని అంటున్నారు. వార్షికాదాయం రూ.15 లక్షల వరకు ఉన్న వారికి ఈ ఉపశమనం కల్పించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోందని చెబుతున్నారు.

### పన్ను మినహాయింపుతో పాటూ విద్య, గృహాలు..

ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక విషయాలను పంచుకున్నారు. మధ్యతరగతి వారికి ఉపశమనం కలిగించే అంశాన్ని నేను గౌరవిస్తాను. నేను మరింత చేయాలనుకుంటున్నాను, కానీ పన్నుల విషయంలో పరిమితులు ఉన్నాయి. ఇప్పటికే జీతభత్యాల కోసం, స్టాండర్డ్ డిడక్షన్ ?50,000 నుండి ?75,000కి పెంచామని సీతారామన్ టైమ్స్ నౌ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దీని వలన చాలామంది మధ్య తరగతి, ఎగువ తరగతి వాళ్ళు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. అయితే రాయిటర్స్ నివేదించినట్టు వచ్చే ఏడాది బడ్జెట్‌లో పన్ను శాతం మరింత తగ్గించే అవకాశం ఉన్నట్టుగా చెప్పినా...ఎంత వరకు ఉంటుంది అన్నది మాత్రం స్పష్టం చేయలేదు. పన్ను సంస్కరణలు ఉంటాయని...వాటితో పాటూ విద్య, గృహాలపైన సబ్సీడీ ఇచ్చే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందిస్తామని తెలిపారు. ఈ ఏడాది జూలై తర్వాత భారత ఆర్థిక అభివృద్ధి బాగా పడిపోయిందని...అది మళ్ళీ తిరిగి పుంజుకునే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారుల ఆందోళనలను పరిష్కరించడం, వినియోగాన్ని పెంచడం, ఆర్థిక సవాళ్లను నావిగేట్ చేయడం లాంటి వాటి మీద దృష్టి పెడతామని అన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆర్థిక సాయం చెయ్యండి



ఢిల్లీలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రజలు తనకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జంగ్‌పుర నియోజకవర్గం నుంచి సిసోడియా పోటీ చేయనున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ఫ్లాట్‌ఫాంను ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు తనకు దీని ద్వారా సాయం చేయాలని కోరారు.

" నేను ఎన్నికల్లో పోటీ చేస్తున్నను. మీ మద్దతు వల్లే ఇన్నేళ్లు విజయం సాధించాను. ఈసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మీ సహకారం కావాలని కోరుతున్నాను. నాకు ఆర్థిక సాయం చేయండి. మీరు అందించే విరాళం ఢిల్లీలో ఉద్యోగ, విద్యా వ్యవస్థ పురోగతికి ఎంతగానో ఉపయోగపడుతుందని" సిసోడియా తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం సిసోడియా 17 నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టులో ఆయన బెయిల్‌పై విడుదయ్యారు. ప్రస్తుతం పట్పర్‌గంజ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన..ఈసారి జరగబోయే ఎన్నికల్లో జంగ్‌పుర నుంచి బరిలోకి దిగనున్నారు. అయితే తనకు ఆర్థిక సాయం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది.

మరోవైపు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తాము అధికారంలోకి వస్తే.. వృద్ధుల కోసం సంజీవని స్కీమ్(సీనియర్ సిటిజెన్లకు ఉచిత వైద్యం), మహిళా సమ్మాన్ యోజన (18 ఏళ్లు దాటిన ప్రతీ మహిళకు రూ.2100 ఆర్థిక సాయం) పథకం అందిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా అర్చకులు కూడా నెలకు రూ.18000 గౌరవ వేతనం ఇచ్చే స్కీమ్ తీసుకొస్తామని ప్రకటించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



వికారాబాద్ ,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): సోమవారం కల్లెక్టరేట్ లోని సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జై న్ అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో , జిల్లా అధికారులు ఇతర అధికారులుపాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు. -జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఐ పి ఎస్.

వికారాబాద్,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 118/2022. యూ /ఎస్ 376,506 ఐపీసీ అండ్ 5 ఆర్ /డబ్ల్యూ 6 అఫ్ పోక్సో యాక్ట్ క్రింద నమోదు అయినా కేసులో ఈ రోజు నిందితుడు దాసరి గోవింద్ S/o రాములు కి వికారాబాద్ అడిషనల్ .డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి సి హెచ్ . చంద్ర కిషోర్ జీవిత ఖైదు మరియు రూ. 1,50,000/- జరిమానా విధించడం జరిగింది. 1,50,000 రూపాయలు చెల్లించకపోతే అదనంగా 6 నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరుగుతుందని జడ్జ్ తెలిపినారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఐ పి ఎస్ ఇట్టి వివరాలు వెల్లడించడం జరిగింది.

ఇట్టి కేసులో పని చేసిన వారు.

1) అడిషనల్ పీపీ : టీ .రాజేశ్వర్.

2) అడిషనల్ పీపీ శ్రీమతి మెరాజ్ ఫిర్దౌస్.

3)మొదటి ఐఓ : తోట సుబ్రహ్మణ్యం ఎస్ ఐ పి ,

4) రెండవఐఓ : వి,రమేష్ ఎస్ ఐ పి .

5) ఐఓ : కె. కరుణ సాగర్ రెడ్డి పరిగి ఎస్ డీ పీ వో . (ప్రస్తుత డీజీపీ కార్యాలయం )

6) ప్రస్తుత ఎస్ హెచ్ వో : ఏ,రవి గౌడ్.

7) ప్రస్తుత సి ఐ పి కొడంగల్. ఎన్.శ్రీధర్ రెడ్డి.

8)ప్రస్తుత పరిగి డి ఎస్పీ శ్రీనివాస్.

9) సి డి వో : బి,సురేష్ గౌడ్.

10) బ్రీఫింగ్ ఆఫీసర్ అండ్ ఐ ఏ డి జే కోర్ట్ లైజన్ ఆఫీసర్: ఎస్. నిరంజన్ గౌడ్.

11) బాధితురాలు బ్రీఫింగ్ అధికారి: శ్రీమతి. కీర్తి ఆకుల.

12) అనుసంధాన అధికారులు : బి. వీరన్న (ఎస్ ఐ ) అండ్ ఎస్,నిరంజన్ గౌడ్.లు ఉన్నారు.

ఇట్టి అధికారులను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# కలెక్టర్ కార్మికుల 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

## బోట్ల చక్రపాణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్



వరంగల్ ,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ : కాకతీయ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డ్స్, సానిటేషన్ కార్మికుల 6 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే ఇప్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 6 నెలల పెండింగ్ లో ఉన్న జీతాలు ఇప్పించాలని సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కాకతీయ మెడికల్ కాలేజీలో సెక్యూరిటీ శానిటేషన్ హాస్టల్లో 80 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరికీ గతంలో విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బులు నుండి జీతాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. మార్చి 2024 నుండి ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతాలు వస్తాయని చెప్పి నాలుగు నెలలు సాయి సెక్యూరిటీ సర్వీస్ ద్వారా జీతాలు ఇచ్చారు. ఆ తర్వాత నుండి నేటి వరకు 6 నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికుల యొక్క కుటుంబాలు ఇంట్లో గడవక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు తెచ్చి కుటుంబాలను, ఇంటి అద్దెలను చెల్లిస్తూ నానా అవస్థలు పడుతున్నారు. కాబట్టి తక్షణమే కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల సెక్యూరిటీ సానిటేషన్ వర్కర్లు అల్లం రమేష్, ప్రశాంత్, శశిధర్, కిషన్, జి రమేష్ ,కిషోర్, పరమేష్, రత్నాకర్, వంశీ, రాజకుమారి, కవిత, రాణి, కోమల, నజియా తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు.




నెక్కొండ ,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 30,31, జనవరి01 రాత్రివేళలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ,మైనర్ డ్రైవింగ్ చేసిన, రాత్రి పూట ఓవర్ స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసిన, కాగితాలు లేకుండా బండి నడిపిన , ట్రిపుల్ రైడింగగ్ చేసినవారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును, అదేవిధంగా ముందస్తుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా డీజే లు పెట్టడం గాని ,రోడ్లపైన కేకులు కట్ చేసి బాంబులు కాలడం గాని, రోడ్డుపైన మద్యం సేవించడం గాని చేస్తే చట్టపరంగా వారి పైన కేసులు నమోదు చేసి చర్య తీసుకోబడును.అందరూ తమ కుటుంబ సభ్యులతో క్షేమంగా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ ముందస్తుగా మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

# నూతన సంవత్సర వేడుకలలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## - ఈ.బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు

పినపాక, 30 డిసెంబరు (క్రాంతి న్యూస్ ): ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎవ్వరూ డీజేలు వినియోగించరాదని, రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయడం, రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయరాదని ఈ.బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం ఆయన ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుని జైలుకు పంపబడటంతో పాటు వాహనాలు సీజ్ చేయబడునని హెచ్చరించారు. ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్ పర్మిషన్ ఇవ్వలేదు కనుక ప్రజలందరూ వారి వారి ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవలెనన్నారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించగలరన్నారు .నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని, అదేవిధంగా శాంతి భద్రతల విషయమై ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయగలరన్నారు.



# ఆరోగ్య క్రాంతి



## చలికాలంలో రాత్రి పూట పెరుగును తింటే ఏమవుతుంది..?



హెల్త్ న్యూస్,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): భోజనం చివర్లో చాలా మందికి పెరుగు తినే అలవాటు ఉంటుంది. పెరుగుతో భోజనం చేయకపోతే ఆహారం తిన్న ఫీలింగ్ కలగదు. ఇక కొందరు పెరుగు లేకపోతే కనీసం మజ్జిగతో అయినా సర్దిపెట్టుకుంటారు. అయితే పెరుగును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. పెరుగును తింటే క్యాల్షియం, విటమిన్ డి, విటమిన్ బి12 సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలను, నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా పెరుగు లేదా మజ్జిగ వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే చలికాలం రాత్రిపూట పెరుగును తినాలా.. వద్దా.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ సమస్యలు ఉన్నవారు..

రాత్రి పూట మన శరీర మెటబాలిజం తక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో జీర్ణ సమస్యలు ఉన్నవారు పెరుగును తింటే సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. పెరుగులో కొవ్వులు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక జీర్ణ సమస్యలు ఉన్నవారు రాత్రి పూట పెరుగు తింటే సమస్యలు ఇంకా ఎక్కువవుతాయి. కాబట్టి జీర్ణ సమస్యలు ఉన్నవారు రాత్రి పూట పెరుగును అసలు తినకూడదు. ఇక పెరుగు మన ఒంటికి చలువ చేస్తుంది. దీన్ని తింటే శరీరంలో మ్యూకస్ పెరుగుతుంది. అయితే దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు లేదా తరచూ ఈ సమస్యల బారిన పడేవారు రాత్రి పూట.. అందులోనూ చలికాలంలో రాత్రి పూట పెరుగును తింటే మ్యూకస్ ఇంకా ఎక్కువై సమస్యలు మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక వీరు ఈ సీజన్‌లో రాత్రిపూట పెరుగును తినకపోవడమే మంచిది.

ఈ సమయంలో తినాలి..

పెరుగును ఉదయం లేదా మధ్యాహ్నం తినవచ్చు. ఈ సమయంలో తింటేనే పెరుగు సులభంగా జీర్ణమవుతుంది. అయితే శ్వాసకోశ సమస్యలు లేని వారు రాత్రి పూట పెరుగును తినవచ్చు. కానీ జీర్ణ సమస్యలు ఉంటే మాత్రం తినకూడదు. ఇక ఎలాంటి సమస్యలు లేని వారు ఎప్పుడైనా సరే పెరుగును తినవచ్చు. కానీ పెరుగులో కొవ్వు లేకుండా ఉంటే మంచిది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు గడ్డ పెరుగు తినరాదు. అందులో కొవ్వు శాతం అధికంగా ఉంటుంది. కొవ్వు తీసిన పాలతో తయారు చేసిన పెరుగును తినాలి. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. బరువును నియంత్రణలో ఉంచుకోవాలని చూసే వారు కూడా కొవ్వు తీసిన పాలతో తయారు చేసిన పెరుగునే తినాలి. ఈ విధంగా పెరుగును తింటే బరువు నియంత్రణలో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..

పెరుగును తినడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. కనుక మధ్యాహ్నం పూట దీన్ని తింటేనే మంచిది. అలాగే పెరుగును తింటే జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాకు మేలు జరుగుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగులో క్యాల్షియం, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. శిరోజాలను సంరక్షిస్తాయి. ఈ విధంగా పెరుగుతో అనేక విధాలుగా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## గుమ్మడికాయలతో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!

హెల్త్ న్యూస్,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఆరోగ్యకరమైన ఆహారాలను తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాము. అనారోగ్యకరమైన ఆహారాలను తింటే రోగాల బారిన పడతాము. అందుకని మనకు అందుబాటులో ఉన్న ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. అయితే కొన్ని రకాల ఆహారాలు ఆరోగ్యకరమైనవి మనకు అందుబాటులో ఉన్నా చాలా మంది వాటి గురించి పట్టించుకోరు. ఇక కొందరు అలాంటి ఆహారాలు ఆరోగ్యకరం అని తెలిసినా కూడా వాటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి ఆహారాల్లో గుమ్మడికాయలు కూడా ఒకటి. వీటిని చాలా మంది అంతగా. ఇష్టపడరు. మన పెద్దలు గుమ్మడికాయలతో అనేక రకాల కూరలు లేదా స్వీట్లు చేసి తినేవారు. కానీ ఇప్పుడు గుమ్మడికాయలను తినేవారి సంఖ్య తగ్గిపోయింది. అయితే వాస్తవానికి గుమ్మడికాయలు మనకు అందించే లాబాలు అన్నీ ఇన్నీ కావు. వీటిని తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.



గుండె ఆరోగ్యానికి..

గుమ్మడికాయల్లో పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి గుమ్మడికాయలను వరంగా చెప్పవచ్చు. ఇవి బీపీని కంట్రోల్ చేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అందుకనే గుమ్మడికాయలు నారింజ రంగులో ఉంటాయి. ఈ క్రమంలో మనం గుమ్మడికాయలను తింటే మన శరీరంలో బీటా కెరోటిన్ విటమిన్ ఎగా మారుతుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి వ్యాధులు ఉన్నవారు తరచూ గుమ్మడికాయలను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇక ఈ కాయల్లో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా చూసుకోవచ్చు.

అధిక బరువు తగ్గవచ్చు..

గుమ్మడికాయల్లో పోషకాలు ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. బరువు తగ్గాలని డైట్‌ను పాటిస్తున్నవారు కచ్చితంగా గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గవచ్చు. అదేవిధంగా గుమ్మడికాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరగడమే కాకుండా కణాలు డ్యామేజ్ అవకుండా రక్షించబడతాయి. అలాగే క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్‌కు ఔషధం..

గుమ్మడికాయల్లో ఉండే బీటా కెరోటిన్ క్యాన్సర్ రాకుండా చూస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. ఈ కాయల్లో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇమ్యూనిటీ పవర్‌ను పెంచడంతోపాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అదేవిధంగా నీరసం, అలసట, బలహీనంగా ఉన్నవారు గుమ్మడికాయలను తింటుంటే శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అంత సులభంగా అలసిపోరు. ఈ కాయలను తినడం వల్ల వీటిలోని బీటా కెరోటిన్ శిరోజాలు, చర్మానికి సైతం ఎంతగానో మేలు చేస్తుంది. దీంతో జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరుగుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. అలాగే చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా గుమ్మడికాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## జీర్ణ సమస్యలు గుండెపోటును పెంచుతుందా?

హెల్త్ న్యూస్,30 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): జీర్ణ సమస్యలు గుండెపోటుకు కారణం కానప్పటికీ, కొన్ని జీర్ణ సంబంధిత లక్షణాలు గుండెపోటు లక్షణాలను పోలి ఉంటాయి, దీనివల్ల గందరగోళం ఏర్పడుతుంది. అంతేకాకుండా, కొన్ని జీర్ణ సమస్యలు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఇది ప్రత్యక్ష కారణ సంబంధం కంటే బహుళ అంశాల మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ రెండింటి మధ్య సంబంధాన్ని వివరంగా తెలుసుకుందాం..గుండెపోటు - జీర్ణ సమస్యల మధ్య సారూప్య లక్షణాలు:

గుండెపోటు, గుండెల్లో మంట  రెండూ ఛాతీలో నొప్పిని కలిగిస్తాయి.

గుండెల్లో మంట అనేది కడుపులోని ఆమ్లాలు అన్నవాహికలో పైకి వచ్చినప్పుడు వస్తుంది. ఛాతిలో మంటగా, నొప్పిగా అనిపిస్తుంది. ఈ నొప్పి గుండెపోటు నొప్పిని పోలి ఉండవచ్చు. గుండెపోటు , అజీర్ణం రెండూ వికారం, వాంతులను కలిగిస్తాయి.

కొన్నిసార్లు కొన్నిసార్లు కడుపు నొప్పి గుండెపోటుకు సంకేతంగా ఉండవచ్చు.



జీర్ణ సమస్యలు గుండెపోటు ప్రమాదాన్ని ఎలా పెంచుతాయి:

కొన్ని జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖ్యంగా కాలేయ మరియు పిత్తాశయ సమస్యలు, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులకు ప్రధాన కారణం. అంతే కాకుండా జీర్ణ సమస్యల కారణంగా ఆహారపు అలవాట్లు మారడం, జీవక్రియ మందగించడం వల్ల ఊబకాయం వచ్చే అవకాశం ఉంది. ఊబకాయం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. జీర్ణ సమస్యలు మధుమేహానికి దారితీయవచ్చు, ఇది గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన ప్రమాద కారకం.

గుండెపోటు లక్షణాలు : జీర్ణ సమస్యలతో సంబంధం లేకుండా, గుండెపోటు ముఖ్య లక్షణాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. వాటిల్లో ముఖ్యంగా ఛాతీలో ఒత్తిడి, బిగుతు, నొప్పి లేదా మంట, చేతులు, భుజాలు, మెడ, దవడకు నొప్పి వ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం, చెమటలు పట్టడం, వికారం,వాంతులు వంటి లక్షణాలు కన్పిస్తాయి.

జీర్ణ సమస్యలను ఎలా నివారించాలి:

జీర్ణ సమస్యలను తగ్గించుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ధూమపానం , మద్యపానం మానుకోండి. ఒత్తిడిని తగ్గించుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అయితే మీకు గుండెపోటు లక్షణాలు ఉంటే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి. ఇది గుండెపోటు కాదా అని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.

# మెల్‌బోర్న్ టెస్టులో ఓడిన భారత్..
# 2-1తో ఆధిక్యంలోకి ఆస్ట్రేలియా

స్పోర్ట్స్ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ):బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో భారత్ ఓటమిపాలైంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో అనూహ్యంగా కూప్పకూలింది. ఐదో రోజు ఆటలో ఓ దశలో మెరుగైన స్థితిలో నిలిచిన టీమిండియా.. చివరకు 184 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో నాలుగు ముగిసే సరికి 1-2తో వెనకబడింది. సిరీస్ గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయింది.

ఓవర్ నైట్ స్కోరు 228/9తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 234 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 105 పరుగుల ఆధిక్యంతో కలిపి భారత్ ముందు 340 పరుగుల లక్ష్యం నిలిచింది. భారీ ఛేజింగ్‌కో కెప్టెన్



రోహిత్ శర్మ (9), విరాట్ కోహ్లీ (5), కేఎల్ రాహుల్ (0)లు దారుణంగా విఫలమయ్యారు. దీంతో లంచ్ సమయానికే భారత్ 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇంకా సుమారు 70 ఓవర్ల ఆట మిగిలి ఉండటంతో భారత్‌కు ఓటమి తప్పదని అంతా భావించారు. కానీ సీనియర్ బ్యాటర్లు విఫలమైన అదే పిచ్‌పై యశస్వి జైశ్వాల్, రిషభ్ పంత్‌లు పోరాడారు. వీరిద్దరూ రెండో సెషన్‌లో ఆచితూచి బ్యాటింగ్ చేశారు. ఫలితంగా రెండో సెషన్‌లో ఆస్ట్రేలియా ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయింది. ఐదో రోజు రెండో సెషన్‌లో 27.5 ఓవర్లలో భారత్ 79 రన్స్ స్కోరు చేసింది. ఐదో రోజు టీ బ్రేక్ సమయానికి 112/3తో నిలిచింది.

ఇక మిగిలింది ఒక్క సెషన్ మాత్రమే. సుమారు 38 ఓవర్లు ఆట ఉంది. చేతిలో 7 వికెట్లు ఉన్నందున భారత్.. ఈ టెస్టును డ్రా చేసుకుంటుందని అంతా భావించారు. కానీ ఐదో సెషన్ ప్రారంభమైన కాసేపటికే పంత్ ఔట్ అయ్యాడు. హెడ్ బౌలింగ్‌లో మిచెల్ మార్ష్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో 88 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

పంత్ ఔట్ అయినప్పటి నుంచి టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లే ఔట్ అయ్యారు.

రవీంద్ర జడేజా, తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో నితీశ్ రెడ్డి, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అంపైర్ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాన్ని జైశ్వాల్ (84) కూడా పెవిలియన్ చేరాడు. అయితే ఓ పక్క వికెట్లు పడుతున్న వాషింగ్టన్ సుందర్ (45 బంతుల్లో 5 రన్స్ నాటౌట్) పోరాడాడు. కానీ అతడికి మరెవరూ సహకరించలేదు. దీంతో 155 పరుగులకు భారత్ ఆలౌటైంది. 184 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

ఈ ఫలితంతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. గత రెండు పర్యాయాలు ఈ సిరీస్ కైవసం చేసుకున్న భారత్‌కు.. ఈసారి మాత్రం ఆ ఛాన్స్ లేదు. ఒకవేళ ఐదో టెస్టులో గెలిచినా.. సిరీస్ సమమే అవుతుంది. ఐదో టెస్టు సిడ్నీ క్రికెట్ స్టేడియంలో జనవరి 3 నుంచి ప్రారంభం కానుంది.

## మానసిక వేదన మిగిల్చింది.. ఓటమిపై రోహిత్ శర్మ



స్పోర్ట్స్ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్):మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టులో ఇండియా దారుణంగా ఓడింది. 184 రన్స్ తేడాతో ఆస్ట్రేలియా ఆ టెస్టులో విజయం సాధించింది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియాతో కెప్టెన్ రోహిత్ శర్మ మట్లాడాడు. బాక్సింగ్ డే టెస్టులో ఓటమి మానసిక ఆందోళన కలిగించిందన్నాడు. అనుకున్నది చేయలేనప్పుడు మానసిక సంఘర్షణ ఉంటుందని రోహిత్ తెలిపాడు. ఈ సిరీస్‌లో రోహిత్ కూడా సరిగా ఆడలేకపోవడంతో అతనిపై కూడా విమర్శలు అధికమయ్యాయి. ఆరు ఇన్నింగ్స్‌లో అతను కేవలం 31 రన్స్ మాత్రమే చేశాడు. ఓటమి డిస్టర్బింగ్‌గా ఉందని, వ్యక్తిగత లోపాలపై దృష్టి పెట్టాలన్నాడు. బాక్సింగ్ డే టెస్టు నిరాశపరిచిందని, మ్యాచ్‌లు గెలిచేందుకు మార్గాలు ఉంటాయని, కానీ ఆ మార్గాలను అన్వేషించలేకపోయామని రోహిత్ పేర్కొన్నాడు. చివర వరకు పోరాడాలని నిశ్చయించామని, కానీ దురదృష్టవశాత్తు అలా చేయలేకపోయినట్లు చెప్పాడు.

సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఓ దశలో 90 రన్స్‌కే ఆరు వికెట్లను కోల్పోయింది. కానీ ఆ తర్వాత చివరి వికెట్‌కు భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పిన ఆస్ట్రేలియా.. భారీ ఆధిక్యాన్ని కూడా నమోదు చేసింది. ఆ పరిస్థితులను సరిగా వినియోగించుకోలేకపోయినట్లు రోహిత్ తెలిపాడు. విపత్కర పరిస్థితుల్లో చాలా పటిష్టమైన ఆటను ఆడాలన్న ఉద్దేశంతో ఉన్నామని, కానీ అనుకున్న రీతిలో రాణించలేకపోయామన్నాడు. రూమ్‌కు వెళ్లిన తర్వాత ఎలా ఓ జట్టుగా పోరాడాలన్న ఆలోచన చేసినట్లు రోహిత్ చెప్పాడు. మా దగ్గర ఉన్నవన్నీ మేం ప్రయోగించాం, వాళ్లు కూడా తీవ్రంగా పోరాడారు, ఆ చివరి వికెట్ భాగస్వామ్యం మొత్తం మ్యాచ్‌ను మార్చేసిందన్నాడు.


టార్గెట్ కష్టమైందే అయినా.. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలన్న ఉద్దేశంతో ఆడినట్లు రోహిత్ తెలిపాడు. 340 అంత ఈజీగా కాదన్న విషయం తమకు తెలుసు అని, ముందుగా ఓ ప్లాట్‌ఫామ్‌ను సెట్ చేసి, చివరి రెండు సెషన్ల కోసం వికెట్లను కాపాడాలనుకున్నాం, కానీ వాళ్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని, టార్గెట్ చేరుకునే స్థాయిలో ఆడలేకపోయినట్లు చెప్పాడు.

తెలుగు బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డిపై ప్రశంసలు కురిపించాడు రోహిత్. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన అతన్ని మెచ్చుకున్నాడు. బహుశా అతను భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకుంటాడని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఆస్ట్రేలియాకు అతను రావడం ఫస్ట్ టైం అని, ఇలాంటి పరిస్థితులు చాలా టఫ్‌గా ఉంటాయని, కానీ అతను చాలా పరిణితి చూపించాడని, నితీశ్ టెక్నిక్ కూడా బాగుందన్నాడు. అతనికి జట్టు ఎప్పుడూ అండగా ఉంటుందని రోహిత్ తెలిపాడు.

బౌలింగ్ యూనిట్‌ను ఒంటి చేతిలో నడిపిస్తున్న బుమ్రాను విశేషంగా మెచ్చుకున్నాడు రోహిత్. అతన్ని ఎన్నో ఏళ్ల నుంచి చూస్తున్నామని, బుమ్రా తన కర్తవ్యాన్ని ఈజీగా నిర్వర్తిస్తాడని, అతనేమీ గణాంకాల వ్యక్తి కాదు అని పేర్కొన్నాడు. దేశం కోసం ఆడుతాడని, జట్టు కోసం మంచే చేస్తాడన్నాడు. కానీ జట్టులోని ఇతర బౌలర్ల నుంచి అతనికి సరైన సపోర్టు దక్కలేదన్నాడు.

## ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ నామినేషన్‌లలో బుమ్రా

స్పోర్ట్స్ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ):2024 ఏడాదికి గాను 'ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ ' నామినేషన్‌లలో భారత బౌలింగ్ దిగ్గజం జస్ప్రీత్ బుమ్రా కు చోటు దక్కింది. ఇంగ్లండ్‌కు చెందిన బ్యాటర్‌లు జోయ్ రూట్ , హ్యారీ బ్రూక్ శ్రీలంకకు చెందిన కామిందు మెండిస్‌లతోపాటు బుమ్రా కూడా ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ రేసులో ఉన్నాడు.బుమ్రా 2024లో 13 టెస్టు మ్యాచ్‌లు ఆడి 14.92 సగటు, 30.16 స్ట్రైక్ రేట్‌తో 71 వికెట్లు పడగొట్టాడు. దాంతో టెస్టు క్రికెట్ చరిత్రలో మరే బౌలర్ సాధించలేని ఘనత సాధించాడు. భారత్-ఆస్ట్రేలియా మధ్య కొనసాగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా బుమ్రా అద్భుతంగా రాణిస్తున్నాడు. కేవలం 4 టెస్టు మ్యాచ్‌లలో 30 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. 2023లో బ్యాక్ పెయిన్ నుంచి కోలుకుని వచ్చిన తర్వాత బుమ్రా వదిలే బంతుల్లో పదును పెరిగింది.ఇక ఇంగ్లండ్ బ్యాటర్ రూట్ 2024లో 17 టెస్టులు ఆడి 55.57 సగటుతో ఏకంగా 1,556 పరుగులు సాధించాడు. రూట్ ఒక క్యాలెండర్ ఇయర్‌లో వెయ్యికి పైగా పరుగులు రాబట్టడం ఇది ఐదోసారి. ఈ ఏడాది అతను రెండో అత్యధిక స్కోర్ సాధించాడు. అంతకుముందు 2021లో రూట్.. 1,708 పరుగుల స్కోర్ చేశాడు. ఇంగ్లండ్‌కే చెందిన మరో బ్యాటర్ బ్రూక్ కూడా ఈ ఏడాది 12 టెస్టుల్లో 1,100 పరుగులు చేసి నామినేషన్‌లలో చోటు సంపాదించాడు.బ్రూక్ 2024లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌ల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచాడు. రూట్ అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత రెండు, మూడు స్థానాల్లో యశస్వి జైస్వాల్, బెన్ డుకాటీ ఉన్నారు. బ్రూక్ 2024లో ఒక మ్యాచ్‌లో 322 బంతులను ఎదుర్కొని 317 పరగులు సాధించాడని, అది ఒక అద్భుతమైన ప్రదర్శన అని ఐసీసీ ప్రశంసించింది. ఆ తర్వాత ఏడాదిలో కేవలం 9 టెస్టులు మాత్రమే ఆడి ఏకంగా 74.92 సగటుతో 1,049 పరుగులు సాధించిన శ్రీలంక బ్యాటర్ కామిందు మెండిస్‌కు కూడా ఈ ఐసీసీ అవార్డు నామినేషన్‌లలో చోటు దక్కింది.





# సినిమా న్యూస్



## మాయలో పడిపోవాల్సిందే

మూవీ న్యూస్,30డిసెంబర్(క్రాంతిన్యూస్ ):'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్.ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

## ఘాటీలో ఘాటైన పాత్ర



మూవీ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ):కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్ధం, మిస్ శెట్టి - మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.

## 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా ఏపీ డిప్యూటీ సీఎం.!

మూవీ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ):గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ - శంకర్ - దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా..



ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నాగచైతన్య దంపతులు

మూవీ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ): ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ లో భాగంగా.. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్‌లో అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అక్కినేని తన కృషితో తెలుగు సినిమాను శిఖరాగ్రాన నిలబెట్టారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలు ఆయన సినిమాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని మోదీ మన్ కీ బాత్‌లో గుర్తుచేసుకున్నారు. ఏన్ఆర్‌పై మోదీ మాట్లాడటంతో తెలుగువారంతా ఆనందం వ్యక్తంచేస్తున్నారు.ఇదిలావుంటే.. మోడీ చేసిన వ్యాఖ్యలపై అక్కినేని నాగచైతన్య, శోభితా దుళిపాళ దంపతులు స్పందించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెబుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ నుంచి ప్రశంసలు పొందడం మా అదృష్టం. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ నాగ చైతన్య, శోభిత రాసుకోచ్చారు.






## చెంచుల యువరాణిగా ప్రీతి ముకుందన్..

మూవీ న్యూస్,30 డిసెంబర్(క్రాంతి న్యూస్ ):ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు.హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో ప్రీతి కన్నప్ప ఇష్టసఖి, చెంచుల యువరాణి నెమలి పాత్రలో నటిస్తుంది."అందంలో సహజం.. తెగింపులో సాహసం.. ప్రేమలో అసాధారణం.. భక్తిలో పారవశ్యం.. కన్నప్పకి సర్వస్వం చెంచుల యువరాణి నెమలి అంటూ" ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com